



పొగాకు బ్యారన్లు దగ్ధం

రూ.10 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం: మండలంలోని కాకర్లవారిపాలెంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో నల్లబోతుల అంకయ్య మీసుగు మాల్యాద్రిలకు చెందిన రెండు పొగాకు బ్యారన్లు దగ్ధమై సుమారు రూ. 10 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. పొగాకు క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పొగాకు కర్రలు జారి గొట్టాలపై పడి మంటలు వ్యాపించి బ్యారన్లు దగ్ధమైనట్లు బాధితులు అంకయ్య, మాల్యాద్రిలు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కందుకూరు అగ్నిమాపక అధికారి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బోర్డు అధికారులు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.




బ్యారన్లు దగ్ధమవుతున్న దృశ్యం

ప్రభుత్వమే ధాన్యం కొనాలి

- ◆రైతుకు 'మద్దతు' అందించాలి
- ◆పుట్టికి 100 కేజీలు తీసుకుంటున్నారు..
- ◆రైతు సంఘం నాయకులు ఆగ్రహం

ప్రజాశక్తి-కోవూరు

రైతులు పండించిన ధాన్యం మార్కెట్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మద్దతు ధర కల్పించాలని, పుట్టికి రూ.1500 నుంచి రూ.200 తగ్గించి తూకంలో పుట్టికి 100 కేజీల కంటే అధికం తూకం ఇచ్చి నష్టానికి అమ్ముకుంటున్నారని రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రైతు సంఘం నాయకులు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పులిగండ్ల శ్రీరాములు, మూలి వెంగయ్య సీనియర్ రైతు సంఘం నాయకులు చండ్ర రాజగోపాల్, కోవూరు, బుచ్చి, దామరమడుగు, రేబాల, రాజుపాలెం, గండవరం ప్రాంతాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడారు. అధికారులను కలిసి రైతు సమస్యలు చర్చించారు. జిల్లాలో 15 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంటే ప్రభుత్వం 5 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తాం అని ప్రకటన చేస్తున్నారన్నారు. మిగతా 10 లక్షలు టన్నులు ఎక్కడ అమ్ముకోవాలని వారు ప్రశ్నించారు. " బి పిటి రకం మరి తెగ్గొని కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలకు అమ్ముకొనే పరిస్థితి లేక పోవడం తో రైతు దిగాలు పడి ఉన్నారు. రైతుపండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే మిల్లర్లతో సంబంధంలేకుండా ప్రభుత్వమే కొనడం ఏకైక మార్గం అని " వారు అన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం దగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని కూటమి ప్రభుత్వంలోని మంత్రులు చెప్పడం విడ్డూరం అన్నారు. జిల్లాలో సుమారు 6 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం పండించిన సుమారు 18 లక్షల పుట్ల ధాన్యం రైతులు పండించారు. ప్రభుత్వం ఇప్పటివరకు 35 వేల టన్నులు మాత్రమే రైతు నుంచి కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. మిగిలిన ధాన్యం మిల్లర్లు, దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నాయన్నారు. ఈ కేంద్రాల్లో గోతాలు లేకపోవడం రైతులకు ట్రాన్స్‌పోర్టు లారీలు ఏర్పాటు చేయకపోవడం, తదితర ఇబ్బందులను తట్టుకోలేక దళారులకు అడ్డంగా అమ్ముకున్నారన్నారు. రైతులు సుమారు రూ.3000 నుంచి 4000 రూపాయల వరకు పుట్టి ధ్యానానికి నష్టపోయారన్నారు. జిల్లాలో సుమారు రైతాంగం 500 కోట్ల రూపాయల వరకు నష్టపోయిందన్నారు. జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం, గోతాలు, లారీలు సిద్ధం చేశామని ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం దళారులను కాపాడేందుకు ప్రయత్నిస్తుందని రైతులను నట్టేట ముంచిందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ ఈ బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సుమారు 9 ఎకరాల్లో వరి సాగు సాగించిన తెలిపారు. సుమారు 27 వేల టన్నుల ధాన్యం పండించిన్నారు. కాని కొనుగోలు కేంద్రాల ద్వారా 3 వేల 200 టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందన్నారు. రైతులు మిల్లర్లకు అడ్డంగా అమ్ముకున్నారన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం కోవూరు మండల కార్యదర్శి ఎస్కె బాబు, రైతు సంఘం నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, వూటుకూరు వెంకటరమణయ్య, ఎస్కె చాన్‌బాషా, బుచ్చిరెడ్డిపాళెం నుంచి గండవరపు శ్రీనివాసులు, బిళ్ల రఘురామయ్య, షేక్ జానీ బాషా, గరికపాటి సురేష్, చల్లకొలుసు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



సిఐటితో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వస్తున్న అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇఒ విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్‌డిఒ పిడి నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ అర్జీలు స్వీకరించారు. నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ 86 మంది బాధితులు తమ పిర్యాదులను పోలీసు అధికారులకు అందజేశారని ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు.



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

పార్కుల అభివృద్ధికి చర్యలు

నెల్లూరు : పార్కులను అభివద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదమైన ఆనందాన్ని అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం వేకువ జామునే మంత్రి నారాయణ నగరంలోని రామ్మూర్తి నగర్, సూబేదార్ పేట, సంతపేట, రంగనాయకులపేట, ఇసుక డొంక, ఆనకట్ట రోడ్డులోని మున్సిపల్ పాఠశాల, ఉర్దూ పాఠశాలలను సందర్శించి తిక్కన పార్కులో మీడియా తో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ఉన్నారు.

కాంట్రాక్టు విద్యుత్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నో ఏళ్లుగా విద్యుత్ రంగంలో పని చేస్తున్న కార్మికుల ప్రధాన సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ విద్యుత్తు భవన్ ఎదుట యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యునైటెడ్ ఎలక్ట్రసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎస్ఈ అందుబాటులో లేని కారణంగా డిఈటి బాల చంద్ర కి వినతి పత్రం అందజేశారు.ఎస్‌పిడిసిఎల్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ మీడియాతో మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం ఏప్రెల్ 7 వ తేదీన తిరుపతిలోని సిఎండి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ రంగంలో పని చేస్తున్న కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్‌సి అరియర్స్ వెంటనే చెలించాలని,వాచ్ మెన్ నుంచి షిఫ్ట్ ఆపరేటర్లు గా చేరిన 2019 తరువాత చేరిన షిఫ్ట్ ఆపరేటర్లు కు పాత ఆపరేటర్లు తో సమానముగా వేతనాలు చెలించాలని డిమాండ్ చేశారు. యుఈఈయు జిల్లా కోశాధికారి పెంచల ప్రసాద్ , కాంట్రాక్టు కార్మికుల జిల్లా అధ్యక్షులు గోగుల మహేష్ మాట్లాడారు. పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. యుఈఈయు నగర అధ్యక్షులు హరినారాయణ, జిల్లా నాయకులు మజార్ ,లక్ష్మీపతి జెఎల్‌ఎం జి-2 జిల్లా అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారి రసూల్,సునీల్,ప్రసన్న కుమార్ కాంట్రాక్టు కార్మికుల నగర అధ్యక్షులు దండు సునీల్,జిల్లా నాయకుడు బాల భాస్కర్,కావలి డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, జీవన్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎస్‌బిఐ సిబ్బంది సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రాంతీయ కమిటీ సమావేశం కందుకూరు ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఎస్‌బిఐ రీజియన్ పరిధిలోని 48 శాఖల నుంచి సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది సమస్యలు తెలుసుకోవడం వాటికి పరిష్కారాలను సూచించడం జరిగినది. దీనికి ముఖ్యఅతిథి ఎల్ చంద్రశేఖర్., ఎస్బిఐ ఎస్యుఏసి ప్రెసిడెంట్ నరేంద్ర కుమార్ పాల్గొని బ్యాంకు సిబ్బంది సమస్యలపై పలువురు మాట్లాడారు. వీసా సుధాకర్ మిగతా యూనియన్ నాయకులతో ఈ కార్యక్రమం జరిగింది.

నేడు జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని టి.ఆర్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లో నేడు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని పభుత్వం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాబ్ మేళా జరగనుంది. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.

బియ్యం లారీ బోల్తా

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : కావలి వైపు నుంచి కందుకూరు వైపుకు బియ్యంతో వెళు న్న అశోక్ లేలాండ్ వాహనం అదుపుతప్పి గుడ్లూరు ఉప్పుటేరు సమీపంలో బోల్తా కొట్టింది. వాహనం టైరు పగిలిపోవడం వల్ల అదుపుతప్పి వాహనం పొలంలోనికి దూసుకెళ్లి తిరగబడింది. డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయ్యాయి.

కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 40,285.32 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 3336.72 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి..

ప్రజాశక్తి - లింగసముద్రం : గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచే విధంగా అధికారులు పనిచేయాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చిన్నపవని గ్రామ పంచాయతీ నిధులు ద్వారా కొనుగోలు చేసిన కొత్త ట్రాక్టర్‌ను శాసనసభ్యులు నాగేశ్వరరావు ప్రారంభించి పంచాయతీ కార్యదర్శి రషీద్ కి అప్పచెప్పారు. ట్రాక్టర్ ఉపయోగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని చెప్పారు.గ్రామంలో ఎక్కడ కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని అందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. తహశీల్దార్ సీతమహాలక్ష్మి, ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, ఎపిఎం సింహాద్రి, టిడిపి నాయకులు సోంపల్లి మనోహర్,పంచాయతీ కార్యదర్శి రషీద్ పాల్గొన్నారు.



ట్రాక్టర్ తాళాన్ని కార్యదర్శికి అందజేస్తున్న ఎంఎల్ఎ

పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో జరిగే ఎపిపిఎస్‌సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయభాస్కర్ రావు తెలిపారు. ఈ నెల 25 నుండి 27 వరకు నిర్వహించుచున్న ఏ పి పి యస్ సి కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహణ పై సంబంధిత అధికారులతో డి ఆర్ ఓ సమావేశం నిర్వహించారు. డి ఆర్ ఓ పలు సూచనలు చేశారు. ఏ పి పి యస్ సి ప్రతినిధి గిరిజారాణి, పరీక్షా కేంద్రాల కళాశాలల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సభ నిర్వహణకు ఏర్పాట్లు

నెల్లూరు : నిరుపేదలను గుర్తించి, వారికీ ఆర్థిక ఉన్నతి కల్పించేలా ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పి4 సర్వే వార్డు సభ నిర్వహణకై ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలిపారు. ఈ మేరకు పి4 సర్వే నిర్వహణకు నోడల్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను కమిషనర్ జారీచేశారు.

సర్వే పరిశీలన

నెల్లూరు : జెవిఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని డి ఎస్ ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని నర్సింగ్ క్వార్టర్స్ లో అనుమానిత చికున్ గునియా కేసు ప్రబలిన ప్రాంతంలో సహాయ మలేరియా అధికారి వి .నాగార్జున రావు లార్వా సర్వే, పిడిపి వర్క్, ఫీవర్ సర్వే ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ కార్యక్రమాలను పరిశీలిం చారు. ఎస్ యు ఓలు , సి ఓ,ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

నెల్లూరు : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి గుప్తా పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా ఆరోగ్య కార్యాలయం లోని మీటింగ్ హాల్లో టీబీ అవగాహన సదస్సు నందు టీబీ ముక్త్ పంచాయత్ క్రింద జిల్లాలో ఎంపికైన 25 టీబీ రహిత పంచాయత్ టీబీ ముక్త్ పంచాయత్ సర్టిఫికెట్ మహాత్మా గాంధీ జ్ఞాపిక ను అందజేశారు.

మౌలిక సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. సిపిఎంగుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కాకుండా, ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం ఈనెల 8 నుండి 17 వరకు, ప్రజా చైతన్య యాత్రలు పేరుతో పలు సమస్యలను గుర్తించిందన్నారు. వీటిపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. గుడ్లూరులో గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేయాలని, వీరి కోసం ఆధార్ కేంద్రం వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ జి స్వర్ణ , ఎంపిడిఒ వై వెంకటేశ్వరావులకు అందజేశారు. సిపిఎం నాయకులు, గుత్తి మల్లికార్జున, దామా కష్ణయ్య, ఎం వెంకటేశ్వర్లు, వివిధ కాలనీకి చెందిన నేతలు, కె అనూష, ఎం లావణ్య, పీ కోటమ్మ, మిట్టపాలెం నుండి బ్రహ్మయ్య, ఎమ్మెస్సార్ కాలనీ నుండి, సిహెచ్ వెంకయ్య, కామేశ్వరి, దుర్గ , వరలక్ష్మి ఉన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం నాయకలు జి వెంకటేశ్వర్లు

మొక్కుబడిగా 'మీ కోసం'

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమం మొక్కుబడిగా సాగుతోంది. ప్రభుత్వ లక్ష్యం గొప్పగా ఉన్నా అధికారుల్లో నెలకొన్న నిర్లక్ష్యం వల్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వలేటివారిపాలెం ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్ర మానికి ఎంపిడిఒ తహసీల్దార్, ఉపాధి హామీ ఎపిడి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హాజరయ్యారు. మిగిలిన శాఖలకు చెందిన అధికారులు మీకోసం కార్యక్రమానికి డుమ్మా కొట్టారు.వీరంతా సోమవారం మీకోసం కార్యక్రమానికి డుమ్మా కొడుతూనే ఉన్నారు. సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి వ్యవసాయ, వైద్యఆరోగ్య, విద్యా, విద్యుత్, రక్షిత మంచినీటి, వెలుగు, పశుసంవర్ధక, పంచాయతీరాజ్, ఉద్యానవన, పంచాయతీ విస్తరణాధికారి, రోడ్లభవనాలు, ఇరిగేషన్, ఎపియస్‌ఆర్టీసీ తదితర శాఖలకు చెందిన అదికారుల మీకోసం కార్యక్రమానికి డుమ్మా కొట్టారు.అనుమతి లేకుండా మీకోసం కార్యక్రమానికి డుమ్మా కొట్లే అదికారులపై చర్యలేవి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నగరంలో విక్రమ్ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ , పీజీ కళాశాలల మేనేజ్మెంట్ సభ్యుల సమావేశం జరిగింది. నగరంలోని కృష్ణచైతన్య కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పరిశీలకులుగా రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షులు గుండా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి (కష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నెల్లూరు) జనరల్ సెక్రెటరీగా టీ. మనోహర్ రెడ్డి (వేమా డిగ్రీ కళాశాల, నాయుడుపేట)తోపాటు పలు కళాశాలలకు చెందినవారులో కమిటీకి ఎన్నికయ్యారు.

ఆర్‌టిఎ కార్యాలయాల్లోనే

ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సెన్సార్ పద్ధతిలో వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని ఆర్‌టిఎ కార్యాలయాల్లో అమలు చేయాలని , ఫిట్నెస్ సర్టిఫికెట్లు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలని, పోలీస్ విధిస్తున్న అధిక పెనాల్టీలు, ఈ - చలానాలను వెంటనే రద్దు చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం నగర కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం జిల్లా ఆటో కార్మిక సంఘం నగర కమిటీ (సిఐటియు అనుబంధం)ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండ్ వద్ద నుండి నిరసన ర్యాలీ చేపట్టారు.సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, ఆటో యూనియన్ నగర కార్యదర్శి పి.మురళీ మాట్లాడారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి వర్గ సభ్యులు రాజా, నివాస్, రవీంద్ర, నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు, విజయ్, ముక్కు రమణయ్య ,సురేష్ ఉన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ

నేడు మహాధర్నా : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట సిపిఎం నగర, రూరల్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు నగర,రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ మహాధర్నా కార్యక్రమ వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. వారు మాట్లాడుతూ గడిచిన 20 రోజుల నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, జిల్లా కమిటీ సూచనలతో నగర, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో 54 డివిజన్ల పరిధిలో స్థానిక శాఖల సహకారంతో చేపట్టిన ప్రజాచైతన్య యాత్రలో ప్రజలు తమ దృష్టికి అనేక సమస్యలు తీసుకొచ్చారన్నారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు,షేక్ మస్తాన్ బి,కే.పెంచల నరసయ్య,షేక్ అజీజ్, నగర రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు పి.సూర్యనారాయణ,కాయంబు శ్రీనివాసులు,కే.సతీష్ ,బీపీ నరసింహ మట్టిపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సమస్యల పరిష్కారమే

ప్రజా దర్బార్ లక్ష్యం : ఇంటూరి

ప్రజాశక్తి - లింగసముద్రం : అధికారులు ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లింగసముద్రం మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పరిష్కరించాలన్నారు. మండలంలోని యర్రారెడ్డి పాలెం, పెంట్రాల, ఆర్ఆర్ పాలెం, మొగిలిచర్ల పంచాయతీల్లో జిజిపి ల్యాండ్ లో ఉన్నటువంటి ప్రజలు హౌసింగ్ స్కీమ్ ద్వారా కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదని అక్కడ ప్రజలు ఎమ్మెల్యేకి తెలిపారు. తక్షణమే స్పందించిన ఎంఎల్ఎ జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. మొత్తం 106 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చాయి. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్ సీతామహాలక్ష్మి, ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు, విశ్వనాధపురం సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, టిడిపి నాయకులు సోంపల్లి మనోహర్, బోయిల్ల కొండపనాయుడు,నీలం బ్రహ్మారెడ్డి, పొలిమేర చిన్ననాగిరెడ్డి,ఉన్నం వీరాస్వామి,పూరిమిట్ల గురునాథం,కూరపాటి శ్రీనివాసులు ఉన్నారు.



అర్జీలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కందుకూరు : రంజాన్ మాసం ముస్లిములకు ఎంతో పవిత్రమైందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులో సర్వ మత సామరస్యాన్ని పరిమళింపజేస్తాయని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శివాలయం వద్దగల పెద్ద మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ఉన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కంచర్ల రామయ్య

క్రీడల్లో 'ప్రకాశం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు మార్కాపురంలో వివిధ కాలేజీల్లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో రెండు క్రీడల్లో విన్నర్స్ గా,ఒక దాంట్లో రన్నర్స్ గా నిలిచి కప్పులు, ప్రశంస పత్రాలు సాధించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ఎ1గ్లోబల్ లో జరిగిన పోటీలలో వాలీబాల్ విన్నర్స్ కప్ ను గెలుసుకున్నారని ఆయన తెలిపారు. మూడవ సంవత్సరం బి.టెక్ విద్యార్థి గంగరాజు కెప్టెన్ గా వ్యవహరించారు. అలాగే క్రికెట్ క్రీడల్లో కూడా రన్నర్స్ గా నిలిచి ద్వితీయ స్థానాన్ని పొందారు. అంకమ్మరావు కెప్టెన్ గా టీంను నడిపించగా మూడవ సంవత్సరం విద్యార్థి ప్రకాష్ మెన్ అఫ్ ది మ్యాచ్ గా ప్రత్యేక బహుమతిని పొందారని పి.డి రవీంద్ర తెలిపారు. మార్కాపురం శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో కబడ్డీ టీం విన్నర్స్ గా కప్ ను గెలుపొందారని కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ టీం కెప్టెన్ గా వేణు వ్యవహరించారు. విజేతలైన టీమ్ లను సోమవారం కాలేజీలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్, అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్. ఎన్.మీరావలి, జి.ప్రసాద్ క్రీడాకారులను అభినందించారు.

వైద్య సిబ్బందికి అవార్డులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా గుడ్లూరు పిహెచ్‌సి పరిధిలో టిబి నివారణకు కృషి చేసిన వైద్య సిబ్బందికి నెల్లూరు ఆఫీస్‌లో మంగళవారం అవార్డులు బహూకరించారు. అవార్డులు అందుకున్నవారిలో రాజేశ్వరి(ఎఎన్ఎం) ప్రీతి (ఎంఎల్‌హెచ్‌పి) టిబి ముక్త పంచాయతీ లు గా సెలెక్ట్అయి నగుడ్లూరు మండలం లోని ఏలూరుపాడు పంచాయితీ లకువైద్య సేవలు అందించు చున్న సిబ్బంది, శ్రావణి కుమారి .సుమతి.శ్రీ పావని, పవన్‌లకు అవార్డులు అందజేశారు. ఈ అవార్డులను డిఎం హెచ్ఒ సుజాత, టిబి నివారణ అధికారి డాక్టర్.ఖాదర్ వలి నుంచి అందుకున్నారు.

కందుకూరు : ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్మవారిపాలెం ,నరిశెట్టివారిపాలెం రెండు టీబీ ముక్త్ పంచాయతీలుగా ఎంపిక కాబడింది. సోమవారం ఆ గ్రామ పంచాయతీలకు సంబంధించిన వైద్యాధికారిణి , సిబ్బందికి గౌరవ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి చేతుల మీదుగా ఈ రెండు పంచాయతీలకు అవార్డు అందజేశారు.మాచవరం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి. జువేరియా భాను, ఎమ్ ఎల్ హెచ్ పి,సి హెచ్ ఓ ఎస్. పరంజ్యోతి, ఏ ఎన్ ఎమ్ లు టి.గీత, కే.సుమాంజలి, నరి శెట్టివారిపాలెం కార్యదర్శి జి. రాంబాబు, కమ్మవారిపాలెం కార్యదర్శి యు. శారద హాజరై అవార్డు అందుకున్నారు.



అవార్డులు అందుకుంటున్న దృశ్యం

మౌలిక వసతులకు పెద్దపీట

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 30వ వార్డు నాంచారమ్మ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, డ్రైన్ కు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని సోమవారం శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ఓ వి రోడ్ లోని శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన చలివేంద్రాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. పట్టణంలోని పామూరు రోడ్డు సర్కిల్లో 1.07 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ అభివద్ధి, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగాయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది నెలల్లో సుమారు 6 కోట్లతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేశామని తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓ.వి రోడ్డు లో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన అక్కడ ఏర్పాటుచేసిన మజ్జిగను స్థానికులకు ఎంఎల్ఎ స్వయంగా అందజేశారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డిప్యూటి ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, గుండవరపు నరసింహారావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని రావూరి వారి వీధి ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి నిద్రిస్తున్న దిలీప్‌కుమార్ జైన్‌పై దాడికి ప్రయత్నించడం, లైసెన్స్ తుపాకీతో కాల్పులు జరిపి చుట్టు ప్రక్కల వారిని భయాందోళనలకు గురి చేసి తప్పించుకొని తిరుగుతున్న ఆరుగురి నిందితులను ఒకటో నగర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు చిన్నబజారు పోలీసు స్టేషన్ అధికారి సిహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాజ్‌మల్ హితేష్ జైన్, పచ్చావంశీ, రాళ్లపల్లి భరత్, చేవూరి రాజశేఖర్‌రెడ్డి, శేఖర్ సందీప్, తన్నీరు కిషోర్ అను ఆరు మంది దిలీప్ కుమార్ జైన్ ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో వచ్చి దాడికి ప్రయత్నించడమే కాకుండా తుపాకీతో కాల్పులు జరిపినట్లు చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. దీంతో దర్యాప్తు ప్రారంభించామన్నారు. వాకర్స్ రోడ్డులోని పుట్టా ఎస్టేట్స్‌లో నిర్మాణంలో ఉన్న ఒక అపార్టుమెంట్‌లో దాగి ఉన్న ఆరు మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభను కనపరిచిన క్రైమ్ పార్టీ ఏఎస్ఐ శ్రీహరి, రవిప్రసాద్, తదితరులను ఎస్పి, డిఎస్‌పిలు అభినందించారన్నారు.

సకాలంలో రేషన్ అందించాలని వినతి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రేషన్ బియ్యంతోనే వండుకొని తినే పేద ప్రజలకు రేషన్ బియ్యం అందక అవస్థలు ఎదుర్కొంటున్నట్లు ఆత్మకూరు పురపాలక పరిధిలోని 16, 17 వార్డుల మహిళలు సిపిఎం ఆశ్రయించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు దేవదీరజు ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ బి.పావనికి మహిళ అధికారాలు జరుగుతున్న సమస్యల గురించి ఆమెకి వివరించారు. వెంటనే స్పందించి జకైపై సకాలంలో రేషన్ బియ్యం అందించే విధంగా కృషి చేస్తానని ఆమె వారికి హామీనిచ్చారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి పేదలకు అరకొరగా బియ్యం అందించడం జరుగుతుందన్నారు. అయితే ఈ నెలలో పరాక్షప్పుకు చేరుకుంటున వాపోయారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు గంటా లక్ష్మీపతి, ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎస్కెని మాట్లాడారు. పేదలకు అందాల్సిన రేషన్‌బియ్యాన్ని పేదలకు అందకపోవడం శోచనీయమన్నారు. రేషన్ బియ్యంతోనే తినే పేదలకు వేసిన అందించకపోవడం అత్యంత దారుణమని, అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇకనైనా పేదలకు సకాలంలో బియ్యం అందించే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు నందా శ్రీను, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, కొండా లక్ష్మమ్మ, రమణయ్య, తదితరులు ఉన్నారు.

రైతులకు పట్టాలు మంజూరు చేయిస్తా..



ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి రూరల్ మండలంలోని కొత్తసత్రం గ్రామంలో పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న 500 మంది రైతులకు త్వరలో పట్టాలు మంజూరు చేయిస్తానని ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కొత్తసత్రం గ్రామంలో ఎంఎల్ఎ పర్యటించారు. గ్రామ ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా 500 మంది రైతులు అనుభవంలో ఉన్న పొలాలకు పట్టాలు ఇవ్వలేదని, పొలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వకపోవడంతో ఏ పథకానికి వారు అర్హులు కాలేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ విషయమై తహశీల్దార్, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తక్షణం పట్టాలు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఎంఎల్ఎగా కాకుండా, కావలి కావుకాకు సేవకుడిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నానని, ఎలాంటి సమస్యలున్నా తెలియజేస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జనసేన నాయకుడు సిద్దు, ప్రాథమిక సహకార సమితి సభ్యుడు సోమయ్యగారి రమణ, విక్రమ్ రెడ్డి, మస్తాన్, పులి ఈశ్వర్, కొండారు తిరుపతి, ఉప్పాల దినేష్, రవీంద్ర, తాతయ్య, చిట్టిబాబు, శ్రీనివాసులు, గ్రామ కాపులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన అవసరం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ బాలాజీ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అవసరం ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లపై ఉందన్నారు. క్షయ వ్యాధి మహమ్మారిని అంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. క్షయవ్యాధికి లింగ వివక్ష ఉండదని ఎవరికైనా సోకుతుందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత అంటు వ్యాధిగా గుర్తించాలని అన్నారు. ముందుగా ఆత్మకూరు పట్టణంలో ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి జిల్లా వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించారు. సోమశిల రోడ్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి క్షయ వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ తీసుకోవాల్సిందిగా నినాదాలు చేశారు. హాస్పిటల్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ మనికృష్ణ, ఆర్‌ఎంఒ ఉష నందిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. వీరితోపాటు జిల్లా వైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా ఎసిఎస్‌ఆర్ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థులు వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ రేణుకాశ్రీ, నారాయణ మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థులు వైద్యులు డాక్టర్ గణేష్‌లు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎ. శ్రీనివాసులు రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, యునాని వైద్యులు డాక్టర్ అబ్దుల్ రజాక్, గైనకాలజిస్ట్ డాక్టర్ కిరణ్, డాక్టర్ దత్తు ప్రసాద్, డాక్టర్ సాలెహా, టిబి సూపర్‌వైజర్లు, సుధాకర్, వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ శుభాసిని, పలమలరాల పీజీ స్టూడెంట్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ జస్వని, డాక్టర్ గణేష్, జిల్లా వైద్యశాలకు అనుబంధంగా ఉన్న అన్ని మండలాల వైద్యశాలకు సంబంధించిన డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు హాజరయ్యారు.

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-వరికుంటపాడు : వేగంగా వస్తున్న బొలెరో వాహనం టైర్ పంక్షన్ అయ్యి అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటన సోమవారం మండలంలోని భోగ్యంవారిపల్లి జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. కడప జిల్లా బద్వేలు నుంచి ఒంగోలుకు అరటికాయల లోడుతో వెళుతున్న భోగ్యంవారిపల్లి జాతీయ రహదారి సమీపంలో ఒక్కసారిగా టైరు పంచరవడంతో బొలెరో వాహనం బోల్తా పడింది. దాంతో అరటి గెల్లలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో రైతులు సాగు చేసిన శనగ, కంది ఉత్పత్తులు ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు వీలుగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పవన్‌కుమార్ తెలియజేశారు. సోమవారం విరువూరు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన శనగల కొనుగోలు కేంద్రంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోదలచిన రైతులు ముందుగా తమ వ్యవసాయ సహాయకుని వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ నిర్వాహకులు సుధాకర్, మార్కెఫెడ్ సిబ్బంది వేణు, విరువూరు వ్యవసాయ సహాయకులు శారద, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుత్తలూరు : శనగ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ జిల్లా డిఎం పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రాంతీయ కమ్యూనిటీహాల్ లో సొసైటీ కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 16 మండలాల్లో శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి, లోకనాథరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చిదర్ల మల్లికార్జున, కాకర్ల సుబ్బారెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవామూర్తులకు ఉత్తమ అవార్డులు



ప్రజాశక్తి-ఉదయగిరి : అంకితభావంతో ప్రజలకు జాతీయ క్షయ వ్యాధి దినోత్సవంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివ కల్యాణ్, హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి.వెంకటసుబ్బయ్య, ఆరోగ్య సహాయకులు కందెల శ్రీనివాసులు, ఎఎన్ఎం సుప్రజ సేవలు అందించడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ వి.సుజాత, జిల్లా క్షయ కుష్టు ఎయిడ్స్ నియంత్రణ అధికారి షేక్ ఖాదర్‌వలీ చేతులమీదుగా ఉత్తమ అవార్డులు అందుకొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన జాతీయ క్షయ వ్యాధి దినోత్సవంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా విధులలో అంకితభావంతో పనిచేసిన వారికి జిల్లా అధికారులు అవార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు. పిహెచ్‌సి సిబ్బంది అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపి జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : ఐదేళ్ల కాలంలో క్షయ వ్యాధిపై అందించిన వైద్య సేవలకు దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి ఉత్తమ అవార్డు అందించి అభినందనలు తెలిపారు. క్షయవ్యాధి గ్రస్తులకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను నెల్లూరు జిల్లా క్షయ నియంత్రణ అధికారి షేక్ ఖాదర్ వలీ చేతుల మీదుగా ఎఎన్ఎం ఎం.చంద్రకళ, సిహెచ్ ఓ కరిముల్లా అవార్డు అందుకున్నారు.

మద్యం షాపు వద్దని వినతి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అనంతసాగరం మండలం మినగల్లు గ్రామ గిరిజన కాలనీ వద్ద బ్రాంది షాపును పెట్టిన దానివల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఎత్తివేయాలని గిరిజన మహిళలు వేడుకున్నారు. ఈ మేరకు సోమవారం అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, సిపిఎం సీనియర్ నాయకులు గంట లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మినగల్లు గ్రామ గిరిజన మహిళలు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్రలకు అపూర్వ స్పందన


- సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ - పలుచోట్ల సమస్యల పరిష్కారంపై అధికారులకు వినతులు



టిపిగూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలకు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం తోటపల్లిగూడూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలకు విశేష స్పందన ప్రజా ఆదరణ పొందిందన్నారు, మండలంలోని మల్లికార్జునపురం గిరిజన కాలనీలో జగనన్న గృహాలు వందకు పైగా అసంపూర్తి నిర్మాణంతో నిరుపయోగంగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపయోగపడే నాలుగు పడకల హాస్పిటల్ (పిహెచ్‌సి) నిర్మాణం బేస్మెంట్ దశలో ఆగిపోయిందని, హాస్పిటల్ పూర్తి చేసి నిరుపేదలకి వైద్యం మరింత అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇస్కపాలెం లో నిరుప యోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా రెడీ చేసి ప్రజలకి అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలో ఉన్న స్కూలు, కాలేజీ దగ్గర అల్లరి మూకల నుండి పిల్లల రక్షణ కరువైందని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, పిల్లలకు రక్షణ కల్పించే విషయంలో పోలీసు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంఘీభావంగా ఆటో కార్మికులకు సెన్సార్ పద్ధతిలో వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని నిలుపు చేయాలని, పాత పద్ధతిలోనే ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బండి శౌరి, మోచర్ల రాదయ్య, వేగూరు వెంకయ్య, ఇనమాల కొండయ్య, కాళీ రెడ్డి రమణమ్మ, కందిపాటి రమణమ్మ, అజ్మ, వీరయ్య, బాట పెంచలయ్య, నాశిన పరశు రామయ్య,ఆరణి గోపి, శివ,గణేష్ దయాకర్, వెంకట శేషయ్య పాల్గొన్నారు.



బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నగర పంచాయతీలో పలు సమస్యలపై సిపిఎం నాయకులు, బాధితులు సిపిఎం పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివా సులు ఆధ్వర్యం లో కమిషనర్ బాలకృష్ణకు సోమవారం వినతి పత్రం ఇచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరి స్తామని వారికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో కొమ్మి శ్రీనివాసులు, దత్త శ్రీ కోటయ్య, ఖాదర్ బాషా, మునీర్ అహ్మద్, పడవల సుబ్రహ్మణ్యం, నాయకులు పాల్గొన్నారు.



కావలిలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : సిపిఎం రాష్ట్ర పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్రను కావలి పట్టణంలో గత పది రోజులు జరిపి సోమవారం ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ అర్జీ ఇచ్చి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు పది రోజులపాటు చైతన్య యాత్రలు జరిపామని, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని, సోమవారం ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి.మధుసూదన్ రావు, నాయకులు కే.చెన్నయ్య, రమణయ్య, ఎస్.కె.మస్తాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై తహశీల్దార్‌కు సిపిఎం నాయకులు సోమవారం వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోపసాని రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి పెరికల మాల్యాద్రి, మంద మహేష్, మురికిం సీనయ్య, గోపసాని మధు, జి విజయ్ కుమార్, పి భాస్కర్, వంటేరు సుధాకర్ పాల్గొన్నారు.



బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై సోమవారం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో మండల పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్‌బాషా, సీనియర్ నాయకులు గడ్డం మాలాద్రి, రైతు సంఘం నాయకులు ఎలమందయ్య, బ్రహ్మయ్య సోమవారం తహశీల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లేందుకు బోగోలు మండలంలోని పలు సమస్యలను తహశీల్దార్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేశామన్నారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహశీల్దారు కార్యాయలం ఎదుట సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. మొదట బస్టాండ్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా మండలంలో ఉండే అన్ని గిరిజన కాలనీలను సిపిఎం బృందం పరిశీలించిందన్నారు. గిరిజన కాలనీలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ఉంటే మరింత ఉధృతంగా గిరిజనులు సిపిఎంతో కలిసి పోరాటం చేస్తారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, వేము పెంచలయ్య, ఉప్పలపాడు మస్తాన్, గాడి సుధాకర్, సత్తార్, అంకయ్య, వెంగయ్య, లక్ష్మయ్య, మండలంలోని అన్ని గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్‌లో..

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలంలో మార్చి 8 నుంచి 20వ తేదీ వరకు జరిగిన ప్రజా చైతన్య యాత్రలలో నెల్లూరు రూరల్ మండలంలో వచ్చిన స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్ మాట్లాడుతూ మండలంలో పరిష్కారం కాని అనేక సమస్యలు జనం తమ దృష్టికి తీసుకొచ్చా రన్నారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కారం చేసేదానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, గుంటి నాగరాజు, మరిమేసి కామాక్షయ్య, పాదర్తి మస్తాన్, రమణయ్య, నరసయ్య, శ్రీపతి వెంకట శేషయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం, పసల వెంకటరమణయ్య పాల్గొన్నారు.

గండవరంలో కేంద్రం ఏదీ..?



పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి-కొడవలూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించేందుకు రైతు సంఘం జిల్లా నాయకులు సోమవారం కోవూరు, బుచ్చి, కొడవలూరు మండలాలు పర్యటించారు. అందులో భాగంగా కొడవలూరు మండలం, గండవరం కొనుగోలు కేంద్రానికి వెళ్లితే అక్కడ ఎక్కడ వెతికినా ఆ గ్రామంలో ఎక్కడా బోర్డు కనపడలేదు. గ్రామంలో ఒకరు ఒక రైస్ మిల్లు చూపించి ఇదే కొనుగోలు కేంద్రం అని చెప్పారు. ఆ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఒకరు సివిల్ సప్లయస్ రాష్ట్ర డైరెక్టర్ .. ఇదండి అక్కడ పరిస్థితి. రైస్ మిల్లె కొనుగోలు కేంద్రం చేసి రైతులకు ధాన్యాన్ని కనీస మద్దతు ధర అందించే ఏర్పాట్లు.. ఇది సిగ్గు పడే విషయం. ప్రభుత్వం వెంటనే అక్కడ కొనుగోలు కేంద్రం ప్రభుత్వ పరిణామాలకు లోబడి ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులిగండ్ల శ్రీరాములు, మూలి వెంగయ్య, సీనియర్ రైతు సంఘం నాయకుడు చంద్రరాజగోపాల్ కోరారు.

తహశీల్దార్‌కు రైతుల వినతి



పట్టాలు చూపుతున్న రైతులు

ప్రజాశక్తి-దుత్తలూరు : గత ప్రభుత్వం తమకిచ్చిన భూములను అటవీశాఖ అధికారులు అటవీ శాఖ భూమి అని స్వాధీనం చేసుకున్నారని పలువురు సోమవారం తహశీల్దార్ యనమల నాగరాజు ఎదుట తమగోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ తమకు 2008వ సంవత్సరంలో ఒక్కొక్కరికి రెండు ఎకరాలు చొప్పున 12మందికి భూపంపిణీ చేశారని, కానీ నేడు అది అటవీభూమి అని స్వాధీనం చేసుకోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వాపోయారు. సిపిఎం నాయకులు గుజ్జులా మల్లిఖార్జున, నెలాటూరి సింహాద్రి, రైతులు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన దాదాపు 14మంది లబ్ధిదారులకు రూ.17,11,020 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ నిధులు అందించేందుకు ఎల్లపుడు ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అధికారులు డుమ్మా..

- ప్రతి సోమవారం ఇదే తంతు..

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలో సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులు తూ.తూ. మంత్రంగా మాత్రమే నిర్వహిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక నిర్వీర్యం అవుతుందని, సమస్యల కోసం వచ్చే అర్జీదారులుకు అక్కడ అధికారులు లేకపోవడం, వారి సమస్యల ఎవరికీ చెప్పుకోవాలో తెలియక, జిల్లా కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారు. మండలంలో 16శాఖలు ఉండగా నాలుగు శాఖల అధికారులు మాత్రమే హాజరువడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూలో నెలకొన్న సమస్యలు కోకొల్లగా ఉన్న, రెవెన్యూ సిబ్బంది మాత్రం హాజరు కాకపోవడంపై పలు విమర్శలకు తావి స్తుంది. జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులకు దిశానిర్దేశం చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

విరిగిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ప్రమాదం తప్పింది. తమిళనాడు ఢిల్లీకి ఇండియన్ ఆయిల్‌కు సంబంధించిన యంత్ర పరికరాలను తీసుకెళ్తున్న లారీలకు కేబుల్ వైర్లు తగలడంతో విద్యుత్ స్థంభం విరిగి జాతీయ రహదారిపై పడింది. ఆ సమయంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది స్థంబాన్ని పక్కకు తొలగించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - పలుకూరు

కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

టెండరు ప్రకటన తేదీ: 24-03-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, పలుకూరు గ్రామ పంచాయతీ నందు 2025-26 సం॥నకు అనగా తేదీ: 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ క్రింది పోస్టులకు తేదీ: 29-03-2025 న ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 3-00 గంటల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరాలు	పోస్టులు	కాల పరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	01	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.200/-
2.	PWS స్కీము టర్న్‌కాక్	01	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.200/-
3.	ఎలక్ట్రీషియన్	01	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.200/-
4.	PWS వాచ్‌మెన్	01	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.200/-
5.	బిల్ కలెక్టర్	01	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.200/-


సం/- **షేక్.మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి,**
పలుకూరు గ్రామ పంచాయతీ, కందుకూరు (మం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

ఉపఖజానా అధికారిగా ఉస్మాన్



ప్రజాశక్తి-ఉదయగిరి

ఉప ఖజానా అధికారిక షేక్.ఉస్మాన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఎస్‌టిఒ ఉస్మాన్ మాట్లాడుతూ వెంకటగిరి ఉప ఖజానా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఉదయగిరి ఉప ఖజానా అధికారిగా బాధ్యతలు స్వీకరించామన్నారు. ఇక్కడ ఇన్‌ఛార్జి ఎస్‌టిఒగా విధులు నిర్వర్తిస్తున్న యడవల్లి దయాకర్ యథావిధిగా వింజమూరు ఉప ఖజానా కార్యాలయ అధికారిగా వెళ్లారన్నారు. అనంతరం సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. అలాగే ఉదయగిరి యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపఖజానా అధికారిని సత్కరించి క్యాలెండర్ డైరీ అందజేశారు.



కాన్పులకు నిలయం పిహెచ్‌సి

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో ప్రసవవేదనతో బాధపడుతున్న వారికి మహిళా వైద్యసిబ్బంది సురక్షితంగా కాన్పు చేశారు. మండలం అల్లంపాడు గ్రామానికి చెందిన ఇండ్ల స్రవంతి ప్రసవ వేదనతో ఆసుపత్రికి వచ్చారు. వెంటనే స్పందించిన వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి మహిళా వైద్యసిబ్బంది సహాయంతో సురక్షితంగా ప్రసవించేందుకు వైద్యమందిం చారు. గర్భిణీ మూడవ కాన్పులో మూడు కేజీల బరువుతో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. గర్భిణులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ప్రాథమిక వైద్య కేంద్రంలో అన్ని రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 180 / 2024

బత్తిన ప్రమీల ...వాది

Vs

జాన వెంకటేశ్వర్లు ...ప్రతివాది

టు, శ్రీ జాన వెంకటేశ్వర్లు, S/o రమణయ్య, మనుబోలు గ్రామం, మనుబోలు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రతివాది కి నోటీసు నిమిత్తం

పైన తెలుపబడిన కోర్టునందుపై వాది ఈ దావాలో చెల్లించవలసిన బాకీ గానూ దావా దాఖలు వేసి యున్నారు. ఆ దావా తేది. 15-04-2025 వాయిదా వేసి ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 నిమిషాలకూ పైకోర్టు నందు మీరు ప్రత్యేక్షంగా, గాని లేదా మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరు కావల్సివుంది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు. ఇది కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది.

ఇట్లు,
వాదితరుపున న్యాయవాది
కందరూరు వెంకటకృష్ణయ్య, బి.ఎ.బి.యల్., అడ్వకేట్, గూడూరు. సెల్ : 9440113977.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 188 / 2024

State Bank of India, RASMEC, Vedayapalem, Nellore, represented by its **Chief Manager.** - Plaintiff

Vs

1. M/s. Sri Venkata Sai Srinivasa Traders, Rep.by its Proprietor **A.Lalitha**
and another - Defendants

Notice

To,
D1. M/s.Sri Venkata Sai Srinivasa Traders, Rep.by its Proprietor **A.Lalitha,** W/o **Amara Venkateswarlu,** residing at D.No.4-328, Vijaya Gopal Puram, Thadikela Bazar, Stonehouse Peta, Nellore City.
D2. Mr.Amara Venkateswarlu, S/o **Subbaiah,** residing at D.No.4-3-238, Usmansaheb Pet, Stonehouse Peta, Nellore City.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే09-04-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE 1st ADDL. SENIOR CIVIL JUDGE, NELLORE
I.P.NO: 20 OF 2025

Peteti Lokesh Sai Kumar,
Adithya Nagar, Nellore ... Petitioner / Debtor

Vs.

1. Srivari Distributors, Rep. by its Proprietor, Nellore City
2. Srinivasa Pharma Distributors, Vayugundla Papisetty, Nellore City
3. V.S.R. Medical Agencies, Nellore City
4. Devi Medical Corporation, Nellore City
5. Jayalakshmi Medical Syndicate, Nellore City.
6. Sai Krishna Medical Agencies, Nellore City.
7. City Medical Agencies, Nellore City.
8. Sravani Medical Agencies, Nellore City.
9. Span Medical Agencies, Nellore City.
10. Lakshmi Balaji Medical Distributors, Nellore City.
11. Aryan Medical Agencies, Nellore City.
12. Sri Rajeswari Medical Agency, Nellore City.
13. Sreenivasa Medical Syndicate, Nellore City.
14. Satyanarayana Medical Enterprises, Nellore
15. Viveka Medical Syndicate, Nellore
16. Visrivmak Laboratories, Brampet
17. Siva Kamakshi Thai Medical Agencies, Nellore City.
18. E.S.R. Pharmaceuticals, Nellore
19. Sairam Agencies, Nellore City.
20. Mayuri Medical Agency, Nellore City.
21. Sri Maheswari Medical Syndicate, Nellore City.
22. Manu Medical Agencies, Nellore City.
23. Muzeeb Medical Distributors, Nellore City.
24. Sree Medical Agencies, Nellore City.
25. Ravi Medical Enterprises,Vedayapalem, Nellore City
26. Ashok Medical Agencies, Nellore
27. Bhargavi Medical Agencies, Nellore
28. Suresh Medical Agencies, Nellore
29. Sri Varasiddi Vinayaka Medical Agencies, Nellore
30. Sri Mallikarjuna Medicals, Nellore
31. Surekha Medical Agencies, Nellore City.
32. Surya Medical Agencies, Nellore
33. SPD Medical Agencies, Nellore City.
34. Sri Sai Lakshmi Medicals Agency,Nellore
35. The Branch Manager, Bank of Baroda, Main Branch, Nellore City.
36. The Branch Manager, Bank of Baroda Main Branch, Nellore City.
37. The Branch Manager, DCB Bank, Nellore
38. Pachipulusu Anand Kishore, Nellore
39. Pachipulusu Srinivasa Rao, Nellore
40. Duddu Kanaka Rao, Nellore
41. T. Lakshmaiah, Nellore
42. Kanamarlapudi Venkata Prasad, RTC, Nellore
43. Yasam Jaya Krishna, Nellore
44. Raja Vijaya Narasimha Rao, Nellore
45. Sunna Vijaya Lakshmi, Nellore City
46. Tiruveddhi Balaiah, Nellore City
47. Tiruveddhi Vara Prasad, Nellore City
48. Pavan Kumar, Nellore
49. Pabbisetty Balaji, Nellore
50. Srikanth, Nellore
51. Amarthaluru Venkata Kiran (Sai Lahari Kiran)
52. Duggisetty Ashok Kumar, RRPD Medical Agencies, Nellore
53. Gangapatnam Naresh, Nellore
54. Mamidala Lakshmi, Nellore
55. Bodanapu Ravi Kumar, Prop. of Rajarajeswari Sweets and Bakery, Nellore
56. Madupuru Rajasekhar, Nellore
57. Bujji Reddy, Nellore
58. Boganadham Ramana Reddy, Nellore
59. Mudduluru Narayana Raju, Nellore
60. Vayugundla Subba Rao, Udayagiri, Nellore
61. Yadapalapati Kotilingam, Kovur, Nellore
62. Agasthyareddy Dayakar Reddy, Eduru, Nellore
63. Pachipulusu Anand Kishore, Nellore
64. P. Srinivasa Rao, Nellore
65. Peteti Harish, Nellore

... Respondents / Creditors

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు అయిన పేటిటి లోకేష్ సాయికుమార్‌ని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై వారి కోర్టులో I.P. No: 20/2025 పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు ఐ.పి. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది: 8-5-2025న వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది.

A.V.S. Ravindra Kumar, B.A., B.L.,
Advocate, Nellore.

In the Court of the Principal Junior Civil Judge : Kavali
O.S.No. 166 / 2023

Kondakavuru Seshagiri Rao - Plaintiff

Vs

Amasala Raja Ramesh Babu - Defendant

Notice

To,
Amasala Raja Ramesh Babu,
S/o **Koteswara Rao,**
resident of Maddurupadu, Kavali,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే01-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎన్.సునీత
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Junior Civil Judge : Atmakur
I.A.No. 6 / 2024
O.S.No. 4 / 2024

1. Butti Sudheer
and 2 others - Ptitioners / Plaintiffs

Vs

1. Butti Srinivasulu Reddy
and 4 others - Respondents / Defendants

Notice

R4. Butti Vamsi,
S/o Late **Butti Venkata Ramana Reddy,** Reisiding at SSK Complex, Thadikala Bazar Center, Nawabpet, Nellore-2.
R5. Butti Kanthamma,
W/o Late **Butti Venkata Ramana Reddy,** Reisiding at SSK Complex, Thadikala Bazar Center, Nawabpet, Nellore-2.

పై నెంబరు కేసులో పిటిషనర్లు / వాదులు మీమీద పై వారి కోర్టులో I.A.No.6/ 2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే04-04-2025 దిన** వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.వెంకటేశ్వర రావు, B.A.L., B.L.,
పిటిషనర్లు/వాదులు తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court Of The Principal Senior Civil Judge : Nellore
I.P.No. 19 / 2025

Peteti Asha Latha - Petitoners/ Debtor

Vs

R1. Alluru Ramanaiah
R2. Karnam Venkataiah
R3. Karnam Subrahmanyam
R4. Pathan Khaleel Ahamad Khan
R5. Bodi Ravindra
R6. The Branch Manager,
Bank of Baroda, Main Branch, Nellore City.
R7. The Branch Manager, Indian Bank, Barracks Branch, Nellore City.
- Respondents / Creditors

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు అయిన పేటేటి ఆషాలతని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై వారి కోర్టులో **I.P.No. 19 / 2025** పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు **I.P.** పిటిషన్‌లో ఎవ్వరికైననూ ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తే09-05-2025ది** కి వాయిదా ఉన్నది. ఆరోజు రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
A.V.S Ravnidra Kumar, B.A., B.L.,
Advocate, Nellore.

In The Court of The Junior Civil Judge : Atmakur
O.S.No. 4 / 2024

1. Butti Sudheer
and 2 others - Plaintiffs

Vs

1. Butti Srinivasulu Reddy
and 4 others - Defendants

Notice

D4. Butti Vamsi,
S/o Late **Butti Venkata Ramana Reddy,** Reisiding at SSK Complex, Thadikala Bazar Center, Nawabpet, Nellore-2.
D5. Butti Kanthamma,
W/o Late **Butti Venkata Ramana Reddy,** Reisiding at SSK Complex, Thadikala Bazar Center, Nawabpet, Nellore-2.

పై నెంబరు కేసులో వాదులు మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే04-04-2025ది** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.వెంకటేశ్వర రావు, B.A.L., B.L.,
వాదులు తరపు న్యాయవాది, నెల్లూరు.